# TARA GOVERNMENT COLLEGE, SANGAREDDY (A)
## SANGAREDDY DISTRICT, TELANGANA STATE

**Re-Accredited with "B" Grade by NAAC**

**'ONE-DAY REGIONAL WORKSHOP'**

**On**

***"Implementation of e-office at Government Degree Colleges"***

***Organized by IQAC***

***<u>26/04/2019</u>***

The Government of Telangana State, in recognition of the long-felt need for efficiency in government processes and service delivery mechanisms, has included e-Office for office administration. In this regard Commissioner of collegiate education of telangana state has decided to execute administrative and financial aspects through electronic portal. To strengthen the idea Commissioner of collegiate education of telangana state have decided to conduct regional level workshops to aware the non teaching and teaching staff about e-office functioning. In this connection, **One-Day Regional Workshop' on *"Implementation of e-Office at Government Degree Colleges" organized by IQAC.***

## The objectives of the Program are:

- To improve efficiency, consistency and effectiveness of government responses
- To reduce turnaround time and to address the queries of the students
- To provide for effective resource management to improve the quality of administration
- To reduce processing delays
- To establish transparency and accountability


Shot on Realme 1
By A.V. Sharma


TARA GOVERNMENT COLLEGE SANGAREDDY (A)
SANGAREDDY DISTRICT, TELANGANA STATE
Re-Accredited with "B" Grade by NAAC
" ONE - DAY REGIONAL LEVEL WORKSHOP "
On
Shot on Realme 1
By A.V. Sharma


TARA GOVERNMENT COLLEGE SANGAREDDY (A)
SANGAREDDY DISTRICT, TELANGANA STATE
Re-Accredited with "B" Grade by NAAC
Organized by IQAC
Shot on Realme 1
By A.V. Sharma


TARA GOVERNMENT COLLEGE SANGAREDDY (A)
SANGAREDDY DISTRICT, TELANGANA STATE
Keep track of tasks
What can you do with Tasks?




by NAAC
WORKSHOP"



# PRESS COVERAGE

## తారా డిగ్రీ కళాశాలలో ఈ –ఆఫీస్‌పై వర్క్‌షాప్

**సంగారెడ్డి అర్బన్, ఏప్రిల్ 26 :** సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం సీసీఈ ఆదేశాల మేరకు ఎలక్ట్రానిక్ ఆఫీస్ (ఈ-ఆఫీస్)పై ఒక రోజు రీజినల్ లెవెల్ వర్క్‌షాప్ నిర్వహించారు. సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాలోని డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్స్, బోధనేతర సిబ్బందికి ఈ –ఆఫీస్‌పై అవగాహన కల్పించారు. ఐసీటీ అధికారులు టి.నవీన్‌చందర్‌రాజు, గజేంద్రబాబు, ఆర్.చక్రధర్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ కె.అభిజిత్‌లు సిబ్బందికి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో తారా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రము ఖర్జీ, ఆయా డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్స్, బోధనేతర సిబ్బంది తదితరులున్నారు.

ఆంధ్రజ్యోతి
TELUGU DAILY

నమస్తే తెలంగాణ
మన రాష్ట్రం - మన పత్రిక

# ప్రతి పైసాకు పక్కా లెక్కా...

- ఉన్నత విద్యలో పెను మార్పులు
- రూపాయి ఖర్చు చేయాలన్నా కమిషనరేట్ అనుమతులు తప్పనిసరి
- ఇకపై ప్రతి ఫైల్ ఆన్‌లైన్ ద్వారానే..
- ఉమ్మడి జిల్లాలో మొత్తం 18 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు

సంగారెడ్డి చౌరస్తా : ఇప్పటికే ఉన్నత విద్యాశాఖలో అనేక మార్పులు తీసుకొచ్చిన ఆ శాఖ తాజాగా కార్యాలయ నిర్వహణ కూడా పూర్తిగా ఆన్‌లైన్ ద్వారానే నిర్వహించేందుకు నిర్ణయించింది. దీంతో ఇక నుంచి ఆయా పనుల నిమిత్తం ఖర్చు అయ్యే ప్రతి పైసాకు ఉన్నత అధికారులు అనుమతి తప్పనిసరి కానున్నది. అంతేకాదు ఇప్పటివరకు ప్రతీది భౌతికంగా ఫైళ్లను పంపించడం ద్వారా ఆయా పనుల కోసం అనుమతులను సంబంధిత కమిషనర్ అనుమతులు పొందేవారు. ఇక నుంచి అలాంటి అనుమతులన్నీ కూడా ఈ- కార్యాలయం ద్వారానే పొందాల్సి ఉంటుంది. ఎలాంటి అక్రమాలు, ఆరోపణలకు తావులేకుండా ఈ ఆఫీసును నిర్వహించనున్నారు. ప్రతి ఫైల్‌ను పారదర్శకంగా నిర్వహించేందుకు ఈ విధానం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, ఆయా పనులు కూడా వేగంగా జరుగుతాయనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ మేరకు శుక్రవారం స్థానిక తారా ప్రభుత్వ డిగ్రీ, పీజీ అటానమస్ కళాశాలలోని విద్యా ఏసీ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాస్థాయి ఒక రోజు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డా. చంద్రముఖర్జీ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. అనంతరం కళాశాల విద్య కమిషనరేట్ నుంచి హాజరైన సాంకేతిక నిపుణుడు, ఐసీటీ అధికారి పీజేపీ గజేంద్ర బాబు, సాంకేతిక విద్య ఐసీటీ అధికారి ఆర్ వజ్రధర్‌లు హాజరై ఉమ్మడి జిల్లాలోని 18 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు చెందిన ప్రిన్సిపాళ్లు, ఆయా కళాశాలల కార్యాలయ సిబ్బందికి ఈ-ఆఫీస్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యాలయ నిర్వహణపై వారు ప్రొజెక్టర్ ద్వారా వివరించారు. ఆన్‌లైన్‌లో ఫైళ్లను ఏ విధంగా క్రియేట్ చేయాలి, క్రియేట్ చేసిన ఫైళ్లను సిబ్బంది ప్రిన్సిపాల్ అనుమతుల కోసం పంపించడం, ఆ తరువాత సంబంధిత ఫైల్‌ను కళాశాల విద్య కమిషనరేట్‌కు పంపించే ప్రక్రియను చక్కగా వివరించారు. ఆయా కళాశాలల్లో ఈ ఆఫీస్ నిర్వహణ కోసం కావాల్సిన సాఫ్ట్‌వేర్‌ను ఎలా ఇన్‌స్టాల్ చేసుకోవాలి, అనంతరం ఎలా వినియోగించాలనే విషయాలపై అవగాహన కల్పించారు. ఉత్తర ప్రత్యుత్తరాలన్నింటినీ ఈ కార్యాలయం ద్వారానే నిర్వహించాల్సి ఉంటుందని వారు స్పష్టం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ చంద్రముఖర్జీ మాట్లాడుతూ ఇక నుంచి కళాశాల నుంచి పంపించే ప్రతి ఫైల్‌ను ఈ ఆఫీస్ ద్వారా నిర్వహించాల్సి ఉంటుందని అన్నారు. కళాశాల విద్య తీసుకున్న ఈ నిర్ణయంతో సంబంధిత పనులన్నీ వేగంగా జరుగుతాయని ఆమె ఆకాంక్షించారు. ఈ-ఆఫీస్‌పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, అప్పుడే ఆయా పనులను వేగంగా నిర్వహించవచ్చని సూచించారు. అనంతరం కంప్యూటర్స్ లాబొరేటరీలో ప్రత్యక్షంగా ఆన్‌లైన్ ద్వారా ఫైళ్లను నిర్వహించే విధానాన్ని నిపుణులు కళాశాల ప్రిన్సిపాళ్లు, కార్యాలయ సిబ్బందికి వివరించారు. సిబ్బంది సైతం తమకు కేటాయించిన కంప్యూటర్స్‌పై ఈ-ఆఫీస్ నిర్వహణపై అభ్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాలోని ఆయా ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాళ్లు, డా. చంద్రముఖర్జీ, డాక్టర్ అనిత, పతాంజలి, సమీరా నాజ్నీన్, వైస్ ప్రిన్సిపాళ్లు రాజేందర్ కుమార్, కృష్ణమూర్తి, అల్లంరెడ్డి, ఏవో దినేశ్ శుక్లా, ఆయా కళాశాలల అధ్యాపకులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తారా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రముఖర్జీ

Sat, 27 April 2019
https://epaper.ntnews.com/c/38876211



**Principal,**
**Tara Government College,**
**Sangareddy(A)**